https://trinetnews.com/

# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

తాజా తెలుగు వార్తలు

ప్రతి 3 గంటలకు

98497 67747 | 9494184136

10 AM TO 1 PM

సంపుటి: 01 / సంచిక:29 / పేజీలు :02 / వేల:2/రూ / ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు / సోమవారం, సెప్టెంబర్ 14,2026

### భారత్ ప్రతిష్ఠను పెంచిన

# బ్రిక్స్ సదస్సు

## ప్రధాని మోదీకి చంద్రబాబు, పవన్ కితాబు

ప్రపంచవ్యాప్తంగా భారత్ వాణికి గతంలో కంటే గౌరవం పెరిగిందన్న చంద్రబాబు

ప్రపంచ వేదికపై భారత్ నిర్మాణాత్మక నాయకత్వాన్ని ప్రదర్శించిందన్న పవన్ కల్యాణ్

'న్యూఢిల్లీ డిక్లరేషన్'తో కీలక అంశాలపై సహకారానికి మార్గం సుగమమైందని హర్షం

భారత్ విశ్వసనీయ వేదికగా నిలిచిందని ఇరువురు నేతల ప్రశంసలు



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు14

న్యూఢిల్లీ వేదికగా 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సును భారత్ విజయవంతంగా నిర్వహించడంపై ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ చారిత్రక ఘట్టంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వారు అభినందనలు తెలిపారు. ప్రపంచ వేదికపై భారత్ స్వరం గతంలో కంటే ఇప్పుడు మరింత ఆత్మవిశ్వాసంతో, గౌరవంతో వినిపిస్తోందని చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు.

### మధ్యప్రాచ్యంలో

# ఆగని ఉద్రిక్తతలు

## 107 డాలర్‌లు దాటిన ముడిచమురు ధర..!

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు14




మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు పెరగడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు భారీగా పెరిగాయి. సోమవారం బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 107 డాలర్లు దాటింది. గల్ఫ్ ప్రాంతం నుంచి చమురు సరఫరాకు అంతరాయం ఏర్పడవచ్చన్న ఆందోళనలు ఇందుకు కారణ మయ్యాయి. నవంబర్ డెలివరీ బ్రెంట్ క్రూడ్ ధర 3.20 శాతం పెరిగి 107.82 డాలర్లకు చేరింది. అమెరికా బెంచ్‌మార్క్ డబ్ల్యూటీఐ అక్టోబర్ కాంట్రాక్ట్ కూడా 3.20 శాతం పెరిగి 103.20 డాలర్ల వద్దకు చేరింది. గత వారం మొదలైన ధరల పెరుగుదల సోమవారం కూడా కొనసాగింది. హర్మూజ్ జలసంధి, గల్ఫ్ ప్రాంతంలో భద్రతా పరిస్థితులపై మార్కెట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఆదివారం హర్మూజ్‌లో ఓ వాణిజ్య నౌకపై దాడి జరిగింది. ఈ ఘటనలో ఒకరు చనిపోగా, ముగ్గురు గాయపడ్డారని ఇరాన్ అధికారులు తెలిపారు. డ్రోన్ దాడుల తర్వాత సౌదీ అరేబియా ఈస్ట్-వెస్ట్ పైప్‌లైన్‌ను తాత్కాలికంగా మూసివేసినట్లు సమాచారం. మరోవైపు హర్మూజ్ జలసంధి మీదుగా వెళ్లే నౌకలపై ఇరాన్ ఆంక్షలు కఠినతరం చేసింది. నౌకలు అనుమతి తీసుకుని వెళ్లాలని ఆదేశించింది. ఇరాన్ నియంత్రణను సవాల్ చేస్తూ అమెరికా కూడా ఇరాన్ తీరంపై దాడులు చేసింది. ఇరాన్, గల్ఫ్ దేశాల మధ్య జరగాల్సిన చర్చలను ఒమన్ వాయిదా వేసింది. ఆగస్టు ఆరంభంలో నమోదైన కనిష్ఠ ధరలతో పోలిస్తే బ్రెంట్ ఇప్పటికే 30 శాతానికి పైగా పెరిగింది. అమెరికా-ఇరాన్ మధ్య శాశ్వత ఒప్పందం కుదరకపోవడంతో ఆగస్టు చివర్లో మళ్లీ పోరు మొదలైంది. దాంతో చమురు సరఫరాలపై భయాలు మరింత పెరిగాయి. సౌదీ అరేబియా చమురు ఉత్పత్తి తగ్గడం కూడా మార్కెట్‌పై ప్రభావం చూపుతోంది. ఆగస్టులో రోజుకు 6.2 మిలియన్ బ్యారెళ్ల చమురు ఉత్పత్తి చేసినట్లు ఒపెక్‌కు సౌదీ తెలిపింది. 2026లో ఇదే అత్యల్ప నెలవారీ ఉత్పత్తి. జూలైతో పోలిస్తే ఉత్పత్తి 23 శాతం తగ్గింది.

# ఖైరతాబాద్‌లో కొలువుదీరిన బడా గణేశ్..

## గవర్నర్ దంపతుల తొలి పూజ



- 69 అడుగుల ఎత్తులో బడా గణేశ్
- పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం
- ఖైరతాబాద్ గణేశుడికి దేశవ్యాప్తంగా గుర్తింపు ఉందన్న గవర్నర్
- 72 ఏళ్లుగా ఉత్సవాలు నిర్వహించడం విశేషమని వ్యాఖ్య
- ప్రజలంతా సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్ష

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు14

వినాయక చవితి సందర్భంగా హైదరాబాద్ ఖైరతాబాద్‌లో ప్రసిద్ధ బడా గణేశ్ కొలువుదీరాడు. 69 అడుగుల ఎత్తులో 'పంచముఖ సంకటహర మహాగణపతి' రూపంలో దర్శనమిస్తున్న గణనాథుడికి తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, ఆయన సతీమణి జానకి శుక్లా తొలి పూజలు నిర్వహించారు. తొలుత మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్, గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు గవర్నర్ దంపతులకు స్వాగతం పలికారు. అనంతరం వారిని విగ్రహం వద్దకు తీసుకెళ్లారు. అర్చకుల ఆధ్వర్యంలో గవర్నర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఖైరతాబాద్ గణనాథుడికి పట్టువస్త్రాలు సమర్పించారు. పూజల అనంతరం గవర్నర్ మాట్లాడుతూ.. గణేశ్ ఉత్సవాలు మహారాష్ట్రలో ప్రారంభమైనా ఖైరతాబాద్ గణేశుడికి దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. 72 ఏళ్లుగా ఇక్కడ భారీ గణేశ్ విగ్రహాన్ని ప్రతిష్ఠించి ఉత్సవాలు నిర్వహించడం విశేషమని చెప్పారు. గణపతి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. మరోవైపు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గణనాథుడికి భారీ కండువా, యజ్ఞోపవీతం సమర్పించారు. బడా గణేశుడి దర్శనం కోసం భారీగా భక్తులు తరలివస్తుండటంతో ఖైరతాబాద్ పరిసరాలు సందడిగా మారాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేశారు.

## వందే మాతరం పాడటానికి కారణం ఏంటి: కాంగ్రెస్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు14



టీ20 క్రికెట్ సిరీస్‌ను భారత్-అఫ్గానిస్థాన్ మధ్య సెప్టెంబర్ 13 ఆదివారం ప్రారంభమైంది. న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ప్రారంభ మ్యాచ్‌లో జాతీయ గీతం జనగణమనకు ముందు వందే మాతరం పాడారు.

# బ్రిక్స్ బలోపేతానికి 'పంచ సూత్రాలు' ప్రతిపాదించిన జిన్‌పింగ్



న్యూఢిల్లీ:ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు14

బ్రిక్స్ దేశాల మధ్య మరింత లోతైన సహకారం అవసరమని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పిలుపునిచ్చారు. ఆదివారం న్యూఢిల్లీలో జరిగిన బ్రిక్స్ సదస్సు రెండో, చివరి రోజు ఆయన ప్రసంగించారు. ప్రపంచ వ్యవహారాలను శక్తి ఆధారంగా నిర్దేశించే విధానం సరికాదంటూ 'బలవంతుడిదే రాజ్యం అనే తర్కం చెల్లదని, దానిని చాలా కాలం క్రితమే విస్మరించి ఉండాల్సింది' అని అన్నారు. ఈ సందర్భంగా కృత్రిమ మేధ, వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, తయారీ, సాంకేతిక ప్రతిభకు సంబంధించి ఐదు కార్యక్రమాలను జిన్‌పింగ్ ప్రకటించారు. కృత్రిమ మేధ రంగంలో సహకారాన్ని పెంచేందుకు బ్రిక్స్ ఏఐ ఓపెన్ సోర్స్ కమ్యూనిటీ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ప్రత్యేక ఏఐ సదస్సులు, శిక్షణ కోర్సులు నిర్వహించాలని సూచించారు. వాణిజ్యం, పెట్టుబడుల రంగంలో బ్రిక్స్ ప్రత్యేక ఆర్థిక మండలి భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేయాలని చైనా ప్రతిపాదించింది. వచ్చే ఏడాది బ్రిక్స్ సేవల వాణిజ్య ఫోరమ్‌ను చైనాలో నిర్వహించనున్నట్లు తెలిపింది. డిజిటల్ ఎకోసిస్టమ్ క్లౌడ్ ప్లాట్‌ఫామ్ ద్వారా సభ్యదేశాల సమన్వయాన్ని పెంచాలని జిన్‌పింగ్ సూచించారు. సైన్స్, టెక్నాలజీలో మరింత అభివృద్ధి కోసం బ్రిక్స్ ఇంజినీర్ కల్టివేషన్ అలయన్స్‌ను ఏర్పాటు చేయాలని జిన్‌పింగ్ ప్రతిపాదించారు. అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు, గ్లోబల్ సౌత్ దేశాలతో ఉన్న సన్నిహిత సంబంధాలను బ్రిక్స్ దేశాలు ఉపయోగించుకుని సరఫరా గొలుసులను పరిరక్షించాలని, సమగ్ర మార్కెట్‌ను అభివృద్ధి చేయాలని జిన్‌పింగ్ అన్నారు. బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ముగింపు సమావేశంలో ప్రసంగించిన జిన్‌పింగ్.. 'నియమాలు లేని ప్రపంచం ట్రాఫిక్ లైట్లు లేని కూడలి లాంటిది. అక్కడ గందరగోళం. అస్తవ్యస్త పరిస్థితులు దాదాపు ఖాయంగా ఉంటాయి' అని అన్నారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో చట్టబద్ధ పాలనను సమిష్టిగా కాపాడాలని గ్లోబల్ సౌత్ దేశాలకు జిన్‌పింగ్ పిలుపునిచ్చారు.

## కేటీఆర్ పీఏ, పీఆర్వోకు పోలీసుల నోటీసులు..

# పండుగ రోజే విచారణకు పిలుపు!



హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు14:

రేవంత్ సర్కార్ క క్షపూరిత ధోరణి పరాకాష్టకు చేరింది. సోమవారం వినాయక చవితి రోజున పోలీస్ విచారణకు హాజరుకావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పీఏ, పీఆర్వోకు సైఫాబాద్ పోలీసులు నోటీసులు ఇవ్వడమే అందు కు నిదర్శనం. ఈ నెల 7న అసెంబ్లీ మూడో గేట్ వద్ద జరిగిన ఘటనలపై కేటీఆర్ పీఏ మహేందర్‌రెడ్డి, పీఆర్వో మహేశ్‌పై కేసు నమోదైంది. వారు హైకోర్టును ఆశ్రయించడంతో మ ధ్యంతర బెయిల్ మంజూరు చేసి వి చారణకు సహకరించాలని సూచించింది. పనిదినాలను కాదని పండుగరోజే విచారణకు పిలువడం అనుమానాలకు తావిస్తున్నది. సోమవారం ఉదయం 10 గంటల కు సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో పీఏ మహేందర్‌రెడ్డి, పీఆర్వో మహేశ్ విచారణకు హాజరుకానున్నారు. రేవంత్ అధికా రం చేపట్టినప్పటి నుంచి ఇదే విపరీత ధోరణి అవలంబిస్తున్నదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## కుటుంబంతో కలిసి సీఎం చంద్రబాబు పూజలు

రాష్ట్రాభివృద్ధికి విఘ్నాలు తొలగాలని ప్రార్థన

కుటుంబ సభ్యులతో కలిసి సీఎం చంద్రబాబు వినాయక చవితి పూజలు

రాష్ట్రాభివృద్ధికి ఎదురయ్యే విఘ్నాలు తొలగిపోవాలని ఆకాంక్ష

ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ప్రార్థన

జ్ఞానానికి, విజయానికి గణపతి ప్రతీక అన్న ముఖ్యమంత్రి



# 22ఏపై ఇరకాటంలోపడ్డ బీఆర్ఎస్

## ప్రభుత్వం విచారణకు ఆదేశిస్తే ఎదురయ్యే పరిణామాలపై ఆందోళన




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 14:**

22ఏ నిషేధిత భూముల జాబితా విషయంలో నిన్నమొన్నటి వరకు ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన బీఆర్ఎస్ ఇప్పుడు ఇరకాటంలో పడింది. ధరణి రాకముందు, వచ్చిన తర్వాత గత ప్రభుత్వ హయాంలో నిషేధిత భూముల పేరుతో జరిగిన అక్రమాలపై అసెంబ్లీ వేదిక గా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉదాహరణలతో సహా వివరించడంతో గులాబీ లీడర్లు ఇరకాటంలో పడ్డారు. మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, గంగుల కమలాకర్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరుల భూలావాదేవీలకు సంబంధించిన వివరాలను బహిర్గతం చేయడంతో ఒక్కసారిగా రాజకీయాలు వేడెక్కాయి. మంత్రి లేవనెత్తిన అంశాలపై హరీష్ రావు కౌంటర్ ఇచ్చినా.. అది సమర్థించుకునే ధోరణిలోనే ఉంది తప్ప పూర్తి స్థాయిలో వివరణ ఇవ్వలేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటివరకు 22-ఏ బాధితుల కోసం తెలంగాణ భవన్ లో ప్రత్యేకంగా హెల్ప్ లైన్, గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేశారు. అయితే, ఇదే అంశంలో హరీశ్ రావు తన రాజకీయ పలుకుబడితో మామకు సాయం చేశారనే విషయం తెరపైకి రావడంతో.. బాధితులకు అండగా నిలుస్తామని చెప్పిన మాటనే ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారిపోయింది. రాష్ట్ర ప్రభుత్వాన్ని తూర్పారబట్టడానికి 22- ఏ అంశం రాజకీయంగా ఉపయోగపడుతుందని బీఆర్ఎస్ నేతలు గంపెడాశలు పెట్టుకున్నారు. ఒక దశలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజీనామా చేయాలంటూ హరీశ్ రావు, కేటీఆర్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ వేదికగానే ప్రభుత్వ బండారాన్ని బట్టబయలు చేస్తామని ప్రకటనలు చేశారు. తీరా అసెంబ్లీ సెషన్ కు హాజరయ్యే అవకాశం లేకుండా సస్పెన్షన్ కు గురికావడంతో పోటీగా తెలంగాణ భవన్ లో మాక్ అసెంబ్లీ నిర్వహించి నవ్వుల పాలయ్యారు. అదే అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పుకున్నా.. మంత్రి పొంగులేటి చిట్టా విప్పడంతో బాధితుల సంగతేమోగానీ.. తమను తాము డిఫెండ్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడంతో పలువురు ఎమ్మెల్యేలు అధిష్టానం పై అసంతృప్తి వెళ్లగక్కారని సమాచారం. గత ప్రభుత్వంలో ఎవరెవరు ధరణి పేరుతో దండుకున్నారో, ఎంతమంది లీడర్లు భూములు కొనుక్కున్నారో, అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎవరెవరికి లబ్ధి చేకూర్చారో.. వీటన్నింటినీ మంత్రి పొంగులేటి లెక్కలతో సహా చిట్టా విప్పడంతో బీఆర్ఎస్ నాయకుల్లో ఆందోళన మొదలైంది.

### విచారణ చేపడితే మరిన్ని పేర్లు

బీఆర్ఎస్ హయాంలో నిషేధిత భూముల జాబితా పేరుతో జరిగిన వ్యవహారాలన్నింటిపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపించాలని భావిస్తున్న నేపథ్యంలో.. అది మొదలైతే మరెన్నో పేర్లు బయటకు వస్తాయో, వాటికి సంజాయిషీ చెప్పుకోవాల్సి వస్తుందేమోననే భారాస నాయకుల్లో లో అలజడి నెలకొంది. ప్రస్తుతానికి తన్నీరు హరీశ్ రావు, గంగుల కమలాకర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి పేర్లు మాత్రమే బహిర్గతమైనా.. విచారణ సందర్భంగా ఇంకా ఎవరి పేర్లు బయటకు వస్తాయోననే ఆసక్తి ప్రజల్లో నెలకొంది. ఫీజు రీయింబర్స్ మెంట్ విషయంలో అక్రమాలకు పాల్పడినట్లు పరోక్షంగా మల్లారెడ్డి పేరును సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో ప్రస్తావించారు. భూముల లావాదేవీల విషయంలో పై ముగ్గురి పేర్లను మంత్రి పొంగులేటి ప్రస్తావించారు. ప్రభుత్వ విచారణ ప్రారంభమైన తర్వాత ఎవరికి నోటీసులు వస్తాయి.. ఎవరి పేర్లు వెల్లడవుతాయి.. ఆ భూముల వ్యవహారం ఎవరికి మెడకు చుట్టుకుంటుందో భారాస నాయకులలో గుబులు పుట్టిస్తుంది.

మొదటిపేజీ తరువాయి

# బ్రిక్స్ బలోపేతానికి ‘పంచ సూత్రాలు’ ప్రతిపాదించిన జిన్‌పింగ్

### అరుదైన ఖనిజాలను ఆయుధాలుగా మార్చొద్దు: ప్రధాని మోదీ

సాంకేతికత, అరుదైన ఖనిజాలను ఆయుధాలుగా మార్చడంపై పరోక్షంగా చైనాను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. అలాంటి చర్యలు ఉమ్మడి అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తాయని బ్రిక్స్ సదస్సు ముగింపు ప్రసంగంలో పేర్కొన్నారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సమక్షంలో చేసిన ఈ వ్యాఖ్యలను కీలక ఖనిజాలు, అరుదైన లోహాలపై ఆధిపత్యం చెలాయిస్తున్న బీజింగ్‌కు ఒక సందేశంగా భావిస్తున్నారు. ‘సాంకేతికతను, కీలక ఖనిజాలను ఆయుధాలుగా మార్చడం మన ఉమ్మడి పురోగతికి ఆటంకం కలిగిస్తుంది. అందువల్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడంలో మేం సమ్మిళితత్వానికి ప్రాధాన్యతనిచ్చాము’ అని బ్రిక్స్ సమావేశంలో మోదీ పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# కుటుంబంతో కలిసి సీఎం చంద్రబాబు పూజలు

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా, రాష్ట్రాభివృద్ధికి ఎదురయ్యే విఘ్నాలన్నీ తొలగిపోయి, ఆంధ్రప్రదేశ్ సుభిక్షంగా ఉండాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. కుటుంబ సభ్యులతో కలిసి గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేయడం గొప్ప ఆధ్యాత్మిక అనుభూతినిచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు. జ్ఞానానికి, వివేకానికి, విజయానికి గణపతి ప్రతీక అని, ఏ శుభకార్యాన్నైనా వినాయక పూజతో ప్రారంభించడం మన సాంప్రదాయమని ఆయన గుర్తుచేశారు. విఘ్నాలను తొలగించి సన్మార్గం చూపే చవితి వేడుకలు సామాజిక స్పృహను, ఐక్యతను నేర్పిస్తాయని సీఎం అన్నారు. సమాజాన్ని సన్మార్గంలో నడిపించడంలో ధార్మిక కార్యక్రమాలు కీలకపాత్ర పోషిస్తాయని, మన సంస్కృతికి, ఆధ్యాత్మిక చైతన్యానికి చవితి వేడుకలు ప్రతీకగా నిలుస్తాయని వివరించారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని, తెలుగు జాతి వర్ధిల్లేలా ఆనందంగా ఉండాలని గణనాథుడిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ఆయన వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

మొదటిపేజీ తరువాయి

## భారత్ ప్రతిష్ఠను పెంచిన

# బ్రిక్స్ సదస్సు

సోమవారం చంద్రబాబు ‘ఎక్స్ (ట్విట్టర్)’ వేదికగా స్పందిస్తూ, “ప్రపంచవ్యాప్తంగా కీలక మార్పులు చోటుచేసుకుంటున్న ఈ సమయంలో, ప్రపంచంలోని కొన్ని ప్రముఖ ఆర్థిక వ్యవస్థలను ఒకచోట చేర్చి భారత్ 18వ బ్రిక్స్ సదస్సును విజయవంతంగా నిర్వహించడం నాకు చాలా ఆనందాన్నిచ్చింది” అని పేర్కొన్నారు. బలమైన బహుళపాక్షిక సంస్థలు, పటిష్టమైన సరఫరా గొలుసులు, ఆవిష్కరణలు, సుస్థిర అభివృద్ధి, వర్ధమాన దేశాల మధ్య సహకారం వంటి అంశాలపై ‘న్యూఢిల్లీ డిక్లరేషన్’ దృష్టి సారించడం ఎంతో కీలకమని ఆయన అన్నారు. భవిష్యత్ దశాబ్దాలలో ప్రపంచ వృద్ధిని, శ్రేయస్సును నిర్దేశించే అంశాలు ఇవేనని ఆయన వివరించారు. విభిన్న దృక్పథాలు కలిగిన దేశాలు సైతం ఒకచోట చేరి, నిర్మాణాత్మకంగా చర్చించి, ఉమ్మడి ప్రయోజనాల కోసం పాటుపడే ఒక విశ్వసనీయ వేదికగా నేటి భారత్ నిలిచిందని చంద్రబాబు అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రయోజనాలను కాపాడుతూనే, ఏకాభిప్రాయాన్ని సాధించగల ఈ సామర్థ్యం, ప్రపంచ వేదికపై భారత్ పెరుగుతున్న ఆర్థిక బలానికి, ప్రతిష్టకు నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ చరిత్రాత్మక సదస్సులో ప్రధాని మోదీ నాయకత్వాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా బ్రిక్స్ సదస్సు విజయంపై స్పందించారు. న్యూఢిల్లీలో 18వ బ్రిక్స్ సదస్సు విజయవంతంగా ముగియడం భారత్‌కు గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ జనాభాలో దాదాపు 50 శాతం, ప్రపంచ జీడీపీలో 40 శాతం వాటా కలిగిన బ్రిక్స్ కూటమికి ప్రపంచ ఆర్థిక, భౌగోళిక రాజకీయాలను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర ఉందని అన్నారు. “స్థిరత్వం, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత కోసం నిర్మాణం” అనే థీమ్‌తో ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ బ్రిక్స్ ఛైర్‌షిప్‌ను విజయవంతంగా నడిపించిందని జనసేన అధినేత కొనియాడారు. ఈ సదస్సు విజయం కోసం కృషి చేసిన ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, దౌత్యవేత్తలు, అధికారులు, ప్రతి బృందానికి పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. ఆర్థిక సహకారం, వాణిజ్యం, పెట్టుబడులు, సరఫరా గొలుసులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆవిష్కరణలు, ఇంధన, ఆహార భద్రత వంటి అంశాలపై ఈ సదస్సు మరింత సహకారానికి బాటలు వేసిందని అన్నారు. శాంతిభద్రతలు, ఉగ్రవాద నిర్మూలన, వాతావరణ మార్పులపై పోరాటం, గ్లోబల్ సౌత్ వాణిని బలోపేతం చేయడం వంటి ఉమ్మడి లక్ష్యాలను ఇది పునరుద్ఘాటించిందని వివరించారు. భారత్ బ్రిక్స్ ఛైర్‌షిప్ మరోసారి ప్రపంచ వేదికపై మన దేశం యొక్క పెరుగుతున్న ఆత్మవిశ్వాసాన్ని, నిర్మాణాత్మక నాయకత్వాన్ని ప్రదర్శించిందని పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు.

# అర్ధరాత్రి అన్నదాతల అరెస్ట్..

## తాగునీరు ఇవ్వకుండా వేధింపులు



**పరిగి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు14**


ఇండస్ట్రియల్ పార్కుకు తమ భూముల విషయంలో అసెంబ్లీలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అబద్ధాలు చెప్పారని శనివారం మధ్యాహ్నం నుంచి ఆందోళనకు దిగిన పరిగి మండలం కాళ్లాపూర్ రైతులను అర్ధరాత్రి దాటాక పోలీసులు అరెస్టు చేశారు. భూములు తీసుకోబోమని హామీ ఇచ్చి మాట తప్పారంటూ ఎమ్మెల్యేపై ఆగ్రహంతో కాళ్లాపూర్ రైతులు నిరసనకు దిగారు. జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించి వర్షాన్ని సైతం లెక్క చేయకుండా రాత్రిపూట అక్కడే పడుకున్నారు. రాత్రి 1.30గంటల ప్రాంతంలో పరిగి, వికారాబాద్ డీఎస్పీలు శ్రీనివాస్, అంజయ్య నేతృత్వంలో పోలీసులు రైతులను అదుపులోకి తీసుకున్నారు. మహిళలు, వృద్ధులను కాళ్లాపూర్ గ్రామానికి తరలించారు. సర్పంచ్ పులిందర్, మాజీ సర్పంచ్ జంగయ్య, మరో 15 మంది రైతులను అరెస్టు చేసి వికారాబాద్ డీటీసీకి తరలించారు. అక్కడే ఒక హాల్‌లో ఉంచారు. ఉదయం వరకు కనీసం తాగునీరు కూడా ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టారని రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆ తర్వాత అల్పాహారం అనంతరం రైతులను కాళ్లాపూర్ తరలించే ప్రయత్నం చేయగా జాఫర్‌పల్లి గ్రామం దాటాక మిషన్ భగీరథ ప్లాంటు వద్ద బస్సులో నుంచి కిందికి దిగారు. ఎమ్మెల్యే వచ్చి భూములు తీసుకోబోమని హామీ ఇచ్చే వరకు గ్రామానికి వెళ్లబోమని రైతులు స్పష్టంచేశారు. దీంతో డీఎస్పీ శ్రీనివాస్ ఎమ్మెల్యేతో ఫోన్‌లో మాట్లాడించారు. వినాయక చవితి తర్వాత మాట్లాడుదామని అప్పటివరకు ఆందోళన విరమించాలని ఎమ్మెల్యే కోరడంతో వారు కాళ్లాపూర్‌కు వెళ్లేందుకు అంగీకరించారు.

### మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ శ్రేణుల అరెస్టు

కాళ్లాపూర్ రైతులను కలిసేందుకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులను జాఫర్‌పల్లి స్టేజీ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం జరిగింది. రైతులను కలిసేందుకు వెళు_న్నానని, ఎందుకు అడ్డుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సీఐ కొండల్‌రెడ్డిని ప్రశ్నించారు. అయినా కాళ్లాపూర్‌కు వెళ్లేందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అరెస్ట్ చేశారు. కులకచర్ల పోలీస్‌స్టేషన్‌కు మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డిని తీసుకెళ్లినట్టు తెలుసుకున్న బీఆర్ఎస్ నేతలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. అనంతరం సొంత పూచీకత్తుపై మాజీ ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ శ్రేణులను వదిలిపెట్టారు.

### ప్రజాస్వామ్యం ఖూనీ మహేశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే

పరిగిలో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి విమర్శించారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే అబద్ధాలు చెప్పడంతోనే కాళ్లాపూర్ రైతులు ఆందోళనకు దిగారని, వారిని అరెస్ట్ చేయడమేందని ప్రశ్నించారు. రైతులకు సంఘీభావంగా వెళ్తున్న తనను కూడా పోలీసులు అడ్డుకోవడమేందని నిలదీశారు. అభివృద్ధికి తామెప్పుడూ వ్యతిరేకం కాదని, భూ సేకరణ చేసినప్పుడు రైతులు కోరుకున్న విధంగా పరిహారంతోపాటు వారిని ఒప్పిస్తే బాగుండేదని పేర్కొన్నారు. పట్టా పంట భూములను తీసుకోవడం సరికాదని, ప్రభుత్వం వెంటనే భూ సేకరణ నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతుల తరఫున బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.




# రెస్టారెంట్‌లో రూ.230, స్విగ్గీలో రూ.436.. హైదరాబాదీ పోస్ట్‌తో ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డర్‌పై కొత్త చర్చ!

- రెస్టారెంట్, స్విగ్గీ బిల్లులను పోలుస్తూ ఓ హైదరాబాదీ పెట్టిన పోస్ట్ వైరల్- హోటల్‌లో రూ.230 అయిన ఫుడ్‌కు, స్విగ్గీలో రూ.436 బిల్లు చూపించడంతో చర్చ- దాదాపు రెట్టింపు ధరపై సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు- ఇది సౌకర్యానికి చెల్లించే రుసుమని కొందరు, దోపిడీ అని మరికొందరి వాదన

## - డిస్కౌంట్లు, సమయం ఆదాను కూడా పరిగణించాలంటున్న నెటిజన్లు

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు14**

ఆన్‌లైన్‌లో ఫుడ్ ఆర్డర్ చేసేటప్పుడు రెస్టారెంట్ ధరల కన్నా ఎక్కువ చెల్లించాల్సి వస్తుందన్నది తెలిసిన విషయమే. అయితే, ఈ వ్యత్యాసం దాదాపు రెట్టింపు స్థాయిలో ఉండటంతో ఓ హైదరాబాదీ చేసిన పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది. తాను రెస్టారెంట్‌లో తిన్న ఫుడ్ బిల్లును, అదే మెనూను స్విగ్గీలో ఆర్డర్ చేస్తే చూపిన బిల్లుతో పోలుస్తూ పెట్టిన పోస్ట్ వైరల్ అయింది. హోటల్‌లో జీఎస్టీతో కలిపి రూ.230 అయిన బిల్లు, స్విగ్గీలో ఎలాంటి డిస్కౌంట్ వర్తించక ముందు ఏకంగా రూ.436గా కనిపించడమే ఈ చర్చకు కారణమైంది. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఉన్న ‘పంచకట్టు దోస’ రెస్టారెంట్‌కు వెళ్లిన అనే ‘ఎక్స్’ (ట్విట్టర్) యూజర్, అక్కడి బిల్లును స్విగ్గీ యాప్‌లోని ధరలతో పోల్చారు. రెస్టారెంట్ బిల్లు ప్రకారం నెయ్యి కారం ఆనియన్ దోస ధర రూ.104, నెయ్యి పొంగల్ రూ.85, ఫిల్టర్ కాఫీ రూ.28గా ఉన్నాయి. జీఎస్టీతో కలిపి మొత్తం బిల్లు రూ.230 అయింది. అయితే, స్విగ్గీ యాప్‌లో అవే వంటకాల ధరలను చూస్తే, ఆనియన్ దోస రూ.149, పొంగల్ రూ.115, స్పెషల్ ఫిల్టర్ కాఫీ రూ.120గా నమోదై ఉన్నాయి. వీటి మొత్తం విలువ రూ.436గా చూపించింది. అంటే.. రెస్టారెంట్ ధరలతో పోలిస్తే దాదాపు రూ.206 అదనంగా ఉంది. ఈ ధరల వ్యత్యాసంపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. “రవాణా ఖర్చులు కలుపుకొన్నా దగ్గర్లోని రెస్టారెంట్‌కు వెళ్లి తినడమే ఆర్థికంగా మంచిది” అని ఒకరు కామెంట్ చేయగా, “డెలివరీ సంస్థలు, డ్రైవర్లు లాభం పొందాలంటే ధరలు ఒకేలా ఎలా ఉంటాయి? ఇది సాధ్యం కాదు. సౌకర్యానికి కొంత వెల చెల్లించాల్సిందే”అని మరొకరు అభిప్రాయపడ్డారు. అయితే, ఈ పోలికలో కూపన్లు, డిస్కౌంట్లు, ప్రయాణ ఖర్చులు, సమయం ఆదా వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోలేదని మరికొందరు గుర్తుచేశారు. ఇంటి వద్దకే ఆహారం డెలివరీ అయ్యే సౌకర్యానికి ఈ అదనపు ఖర్చు చెల్లించడం సమంజసమేనని చాలామంది భావిస్తున్నారు. ఏదేమైనా ఈ పోస్ట్ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ యాప్‌ల ధరల విధానంపై మరోసారి విస్తృత చర్చకు తెరలేపింది.

edited, Printed, Published and Owned by: Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136